BHARATH SAMACHAR DIGITAL

16, నవంబర్ 2026, సోమవారం భారత్ సమాచార్

# నర్సింహ త్వరగా కోలుకోవాలి: యాదవ రెడ్డి



**భారత్ సమాచార్, మహబూబాబాద్ జిల్లా**: నెల్లికుదురు మండలంలోని హేమ్లా తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బానోతు నర్సింహ అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నెల్లికుదురు మండల అధ్యక్షుడు ఎదల్ల యాదవ రెడ్డి మంగళవారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు.

ఈ సందర్భంగా నర్సింహ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చికిత్స అందిస్తున్న వైద్యులను కలిసి ఆయన ఆరోగ్య వివరాలపై ఆరా తీశారు. నర్సింహకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఆయన త్వరగా కోలుకునేలా అవసరమైన చికిత్స కొనసాగించాలని సూచించారు.

అనంతరం నర్సింహ త్వరగా కోలుకుని తిరిగి ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఎదల్ల యాదవ రెడ్డి ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు. అనారోగ్య సమయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు అండగా నిలవాలని పేర్కొన్నారు.

© 2026 Bharath Samachar